A
అడల్ట్స్ ఓన్లీ!

రాత్రి పన్నెండు గంటలు దాటుతోంది.

డిసెంబర్ నెల. బయట చాలా చలిగా వుంది.

పుస్తకం ముందు కూర్చున్న శరత్ మనసు మనసులో లేదు.

పక్క గదిలో నుండి వుండి వుండి శబ్దాలు వినిపిస్తున్నాయి మెత్తగా.

వరండా నిండా పిండారబోసినట్లు వెన్నెల.

నైట్‌క్వీన్ పూలవాసనతో వాతావరణం మరింత మత్తుగా వుంది.

ఇంక ఉండబట్టలేకపోయాడు.

పుస్తకం మూసేసి లైటార్పేశాడు.



పిల్లిలా వెళ్ళి పక్క గది తలుపు దగ్గర నిల్చున్నాడు.

సన్నటి కంతలో నుండి లోపల జరిగేదంతా అస్పష్టంగా కనిపిస్తోంది బెడ్‌లైట్ వెలుతుర్లో.

బెడ్‌మీద పావని. పావని మీద అన్నయ్య. ఇద్దరి ఒంటి మీదా బట్టలులేవు. మంచాలు కదులుతున్న చప్పుళ్ళు. మధ్యమధ్యలో గాజుల గలగలలు. ఉండి ఉండి మెత్తగా మూలుగులు. మత్తుగా గుసగుసలు.

పిచ్చెక్కిపోతోంది శరత్‌కి.

అలా చూడడం తప్పని హెచ్చరిస్తూనే వుంది అంతరాత్మ. అయినా మనసు వినే మూడ్‌లో లేదు. చూస్తున్నకొద్దీ చూడాలనిపిస్తోంది. ఎన్ని రోజుల్నుండి ఇలా చూస్తున్నాడో?

మొదట్లో ఎబ్బెట్టుగా వున్నా ఇప్పుడలా చూడకుండా ఉండలేని పరిస్థితి.

అలా చూసి చూసి పడుకున్న తరువాత కలలో కూడా అవే దృశ్యాలు. ఒంటిమీద బట్టలు లేకుండా పడుకుని వున్న పావని, అన్నయ్య స్థానంలో తను.

ఎంత వద్దనుకున్నా ఆ ఆలోచనలు వదలడంలేదు. ఈమధ్య మరీ ఎక్కువయ్యాయి.

''మార్కులు తగ్గుతున్నాయేం?'' అనడిగాడన్నయ్య ఈ మధ్య.

''బాగా చదవాలి' అని హెచ్చరించాడు కూడా.

తనకీ బాగా చదవాలనే వుంటుంది. కానీ కాన్సన్‌ట్రేషన్ కుదరడం లేదు. కళ్ళు మూసినా తెరిచినా పావని రూపమే ప్రత్యక్షం. ఆవిడని ఏదైనా చేయాలని పిచ్చి కోరిక. అన్నయ్య ఊళ్లో లేనప్పుడు మనసు మరీ గాడి తప్పుతోంది.

ఆయనది కేంపుల ఉద్యోగం. నెలలో వారం రోజులు కంపల్సరీగా ఆయన బయటే వుంటాడు. తను ఊళ్ళో లేనప్పుడు పావనికి తోడుగా వుంటాడనే ఉద్దేశ్యంతో శరత్ తనింట్లో ఉండి చదువుకోవడానికి ఒప్పుకున్నాడాయన.

అన్నయ్య అంటే బ్లడ్ రిలేషనేం కాదు. దూరపు చుట్టరికం.

పావనిది, శరత్‌దీ ఒకే ఊరు. పక్క పక్క ఇళ్ళు. శరత్‌కన్నా పావని మూడేళ్ళు పెద్దది. పిల్లవాడు వుంటున్నందుకుగాను నెలకు వెయ్యి రూపాయలు పంపిస్తుంది వాళ్ళమ్మ. పసిపిల్ల పాల ఖర్చులకైనా పనికొస్తాయని ఒప్పుకుంది పావని.

శరత్‌కు ఇంటర్లో మంచి మార్కులొచ్చినా ఎమ్‌సెట్లో మంచి రేంక్ రాలేదు. మళ్లీ ట్రయల్స్. మంచి కోచింగ్ సెంటర్లున్నాయని సిటీకొచ్చాడు.

ఈసారైనా మంచి రేంక్ సంపాదించుకుని ఇంజనీరింగ్‌లో ఫ్రీ సీటు తెచ్చుకోవాలని వాళ్ళమ్మ కోరిక. చనిపోయిన తండ్రి కోరిక కూడా అదే.

శరత్ ఆశయం కూడా అదే ఇక్కడికొచ్చేదాకా. ఇప్పుడే తారుమారయింది లాగా.

పల్లెకీ బస్తీకీ ఎంత తేడా!

# పుష్పాభిషేకం

కర్లపాలెం హనుమంతరా

పల్లెటూళ్ళో ఆడపిల్లలు, మగపిల్లలు ఒక వయసు వచ్చిన తరువాత అంతగా కలవరు. సిటీలో అలా కాదు. ఈ కలుపుగోలుతనం శరత్‌కి మొదట్లో బిడియంగా వున్నా రానురాను అలవాటయిపోయింది. ఇప్పుడదే బాగుంది.

సినిమాలు, స్నేహితులు, హోటళ్ళు, పార్కులూ, ఆడపిల్లలతో కబుర్లు ఓహ్...ఎంతో థ్రిల్లింగ్‌గా వుందిక్కడ. అందులోనూ కంట్రోల్ చేసేందుకు అమ్మ కూడా దగ్గరలేదు.

పావని కూడా చాలా సరదా మనిషి. చిన్నప్పటి నుంచి తెలిసిన వాడవటంవల్ల శరత్‌తో చనువుగా వుంటుంది. సినిమాలన్నా, టీవీ అన్నా ఆమెకి చాలా ఇష్టం. భర్త ఊళ్లో లేనప్పుడు బోరుకొడితే శరత్‌తో కలసి సినిమాకు పోయిన రోజులున్నాయి. పక్క పక్క సీట్లలో కూర్చుని ఎన్ని సినిమాలు చూసారో! అన్నం పెట్టేటప్పుడు, పాపను అందించేటప్పుడు ఎన్నిసార్లు ఆమె చేయి తనకు తగలలేదూ?

అప్పుడేమీ అనిపించనిది... ఇప్పుడీమధ్యే ఈ వికారం మొదలయింది శరత్‌కి. ఆమె బాత్రూంలో స్నానం చేస్తున్నప్పుడు, బెడ్‌రూమ్‌లో బట్టలు మార్చుకుంటున్నప్పుడు రహస్యంగా తొంగి చూడడం, పనున్నా లేకపోయినా ఆవిడ వెంటే తిరగడం, అవకాశం దొరికినప్పుడల్లా ఆవిడని తాకడానికి ప్రయత్నించడం... అన్నయ్య లేనప్పుడు మరీ చొరవగా ప్రవర్తించడం...

రాత్రయ్యేసరికి పిచ్చి పట్టినట్లవుతుంది. 'ఒక్కసారి ఎలాగైనా పావనిని కలవాలి అన్నయ్యలాగా'.

అదే ఆలోచన మెదడును తొలుస్తుంటే పుస్తకంమీద మనసెలా నిలుస్తుంది? చదువుగాడి తప్పుతుంది. వీక్లీ టెస్టుల్లో మార్కులు బాగా తగ్గుతున్నాయి. ప్రోగ్రెస్ బాగా లేదని లెక్చరర్లు పెదవి విరుస్తున్నారు. 'ఇంకా పరీక్షలు ఐదు నెలలు కూడా లేవు. ఇలాగేనా చదవడం. మూడీగా వుంటున్నావు. లవ్‌లో పడ్డావా?'' అనడిగింది పావని.

ఏమని సమాధానం చెప్పాలి?

పావని ముందు తన కోరిక బైటపెడితే ఊరుకుంటుందా?

పెదవి విప్పి చెప్పనిదే ఎలా తెస్తుందామెకు తన మనసు?

ముందు తను ధైర్యం చేయాలి. తరువాత అదృష్టం ఎలా వుంటే అలా. కానీ చెప్పడమెలా?

ఇలాంటి విషయాల్లో సలహాలెవరిస్తారు? అలాగని పూరికే వుండిపోయే మనస్తత్వం కాదు శరత్‌ది.

ముగ్గురాడపిల్లల మధ్య మగ నలుసు. అమిత గారాబంగా పెరిగాడింట్లో. అనుకున్నది అయ్యేదాకా పంతం వదలని మొండితనం అతనిది. ఆలోచించి ఆలోచించి రాత్రంతా మేల్కొని పాతిక పేజీలు చించి రెండు పేజీల ఉత్తరం రాసాడతను.

''పావనీ! నీ అందం నన్ను పిచ్చివాడిని చేస్తోంది. అది పొందని బ్రతుకు వృథా. ప్లీజ్. ఒక్కసారి నా కోరిక తీర్చు. లేకపోతే మరణంతప్ప నాకు వేరే దారి లేదు.''

ఇట్లు

శరత్

స్థూలంగా ఉత్తరం సారాంశం అది.

ఉత్తరాన్ని ఆమె కంట పడేట్లు బెడ్రూమ్‌లో దిండు మీద పెట్టి బైటికెళ్లిపోయాడు శరత్.

అన్నయ్య ఊళ్లోలేడు. వారందాకా రాడు. ఈలోపునే ఏదో తేలిపోవాలి. సినిమాకెళ్లి వచ్చేసరికి పదిగంటలు దాటింది.

తలుపు దగ్గరికి వేసి వుంది.

బట్టలు మార్చుకుని పక్క సర్దుకుంటుంటే పావని వచ్చి ఎదురుగా నిలబడింది.

ఇద్దరి మధ్యా కొన్ని క్షణాలు నిశ్శబ్దం. పావనే అడిగింది ''అన్నం తిన్నావా?''

''ఆకలిగా లేదు'' అన్నాడు శరత్ ముక్తసరిగా.

''నిన్నొక మాట అడుగుతాను చెప్తావా?'' పావని గొంతు వణకుతోంది దుఃఖంతో.

ఉత్తరం చదివి బాగా ఏడ్చినట్లుంది. కళ్ళు ఉబ్బి ఉన్నాయి.

''నామీదసలు నీకలాంటి అభిప్రాయం ఎలా కలిగింది? నా ప్రవర్తనలో ఏమైనా లోపముందా?''

శరత్ మాట్లాడలేదు.

''నాకన్నా మూడేళ్లు చిన్నవాడివి. నిన్నెప్పుడూ ఆ భావంతో చూడలేదు. అన్ని పేజీల ఉత్తరం రాసావు. అది చదివిన తరువాత నిన్నెప్పటిలా చూడగలనా? ఎందుకలా చేసావు? మీ అన్నయ్యకి తెలిస్తే ఏమవుతుందో ఆలోచించావా?''

''అన్నిటికీ తెగించే రాశాను'' అన్నాడు శరత్ నెమ్మదిగా.

రోషంతో పావని గొంతు గజగజ వణికింది.

''నిన్నీ క్షణంలోనే ఇంట్లో నుండి వెళ్లగొట్టాలని వుంది. అలా చేస్తే అల్లరిపాలయ్యేది ముందు నువ్వు. తరువాత నేను. ఆ తరువాత నా సంసారం. మీ అమ్మ నీమీద ఎన్ని ఆశలు పెట్టుకుంది? మీ నాన్న పోయేట

## సంతోషం సగం బలం అందులో అమెరికా ప్రథమం

'సంతోషం సగం బలం' అన్నమాట వ్యక్తులకే కాదు దేశానికీ వర్తిస్తుంది. ప్రపంచంలో సంతోషంగా ఉన్న వ్యక్తుల జాబితాలో అమెరికా ముందుంది. ఆ తర్వాత స్థానం ఇండియాకు లభించింది. 22దేశాల్లో సర్వే నిర్వహించిన అనంతరం, ఇటీవల ఫలితాలను ప్రకటించారు. జీవితంలో వేర్వేరు అంశాల్లో ఏ మేరకు సంతోషం లభిస్తోంది?..అసలు సంతోషం కలిగించే అంశాలు ఏమిటి? వ్యక్తుల సంపాదన, అభిరుచులు, తీరిక సమయాన్ని ఎలా గడుపుతున్నారు. తదితర అంశాలపైన అభిప్రాయ సేకరణ సాగింది. దాదాపు 22 వేల మంది నుంచి



ప్రపంచవ్యాప్తంగా అభిప్రాయాలను రాబట్టారు.

ప్రపంచవ్యాప్తంగా 24 శాతం మంది మాత్రమే తమ జీవితంలోని వివిధ అంశాల పట్ల సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారట. విడివిడిగా దేశాలవారీ వివరాలు తీసుకుంటే - 46%మంది అమెరికన్లు, 36%మంది ఇండియన్లు సంతోషంగా ఉన్నట్లు ప్రకటించారు. ఆ తర్వాతి స్థానాలు యు.కె, ఫ్రాన్స్, చైనా, రష్యాలకు లభించాయి. హాపీనెస్ రేటింగ్‌లో ఇండియా- బ్రిటిష్, ఫ్రెంచి, ఇతర యూరోపియన్ దేశాలను అధిగమించడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

డబ్బు, ఆస్తిపాస్తులు ఒక్కటే సంతృప్తినివ్వలేదని దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. తనకున్నదానిలో సంతృప్తిని వెతుక్కోవటంలోనే నిజమైన ఆనందం ఉందని ఈ దేశంలో ఎక్కువ మంది అభిప్రాయపడ్డారట. స్నేహితులు, బంధువులతో సత్సంబంధాలు కూడా బాగా ప్రభావం చూపే అంశాలని ఈ సర్వేలో తేల్చి చెప్పారు. 'మతం ప్రభావం' వ్యక్తుల జీవితంలో అధికంగా ఉంటుందని..రేటింగ్‌లో మార్పునకు ఇది కూడా కొంత కారణమని చెప్పారు. చైనా కంటే భారతదేశం ముందుండటానికి ఇదొక అంశంగా విశ్లేషకులు చెబుతున్నారు.

తాము చేస్తున్న ఉద్యోగంలో సంతృప్తి..సంపాదన కంటే విలువైనదిగా ఎక్కువ మంది అభిప్రాయపడ్డారు.

ప్రపంచంలో అన్ని దేశాల కంటే ఇండియన్లు ఎక్కువ ఆత్మవిశ్వాసం కలవారిగా పేరు తెచ్చుకున్నారు. (రేటింగ్ 42శాతం). ఊహించినట్టుగానే, అమెరికన్లు-ఇతర దేశాలతో పోలిస్తే-సెక్స్ జీవితంలో ఎక్కువ సంతృప్తి పొందుతున్నారు. ఫ్రెంచి బ్రిటన్ కంటె ముందుంది. ఇండియా ఫ్రెంచి కంటె అధికంగా, దాదాపుగా అమెరికాకు దగ్గరగా ఉండటం ఆశ్చర్యానికి గురిచేసిందట.

అయితే దాదాపుగా అన్ని దేశాలు ఒక అంశంపై అసంతృప్తి వ్యక్తం చేశాయి. అది దేశ ఆర్థిక పరిస్థితి. అమెరికాలో 14 శాతం మంది మాత్రమే తమ ఆర్థిక పరిస్థితిపైన సంతృప్తి వ్యక్తం చేశారు. అది మినహా అన్ని దేశాల్లోనూ సాటిస్‌ఫాక్షన్ రేటింగ్ (సింగిల్ డిజిట్) ఏకాక్షరాన్ని మించలేదు.

మీరు కూడా మీ జీవితంలో సంతోషాన్నిచ్చే అంశాలను గుర్తిస్తారు కదూ?

**-శ్రీసాయి పల్లవి**

ప్పుడు కోరిన కోరిక తీర్చడానికి ౨ తల్లి ఎన్ని కష్టాలు పడి ని న్ను చదివిస్తోందో అర్థం కావడంలేదా? శరత్! నా ాట విని ఈ పిచ్చి పిచ్చి ఊ హలు మానేయ్. చక్కగా చదువుకో.''

''ఎంత ప్రయత్నించినా నావ్ల కావడంలేదు పావనీ! ఇంక ావొక్కటే నాకు మిగిలిన ఏకైక మార్గం'' అని రెండ చేతులతో మొహాన్ని కప్పుకు ి కుమిలిపోతున్న శరత్ వంక చూసి నీళ్ళుకారిపోయి ది పావని.

''అలా అనొద్దు. ప్లీజ్ నేను త ్కోలేను.''

శరత్ వినిపించుకునే మూడ్‌లో లేడు. ఒక్క నిముషమ్మాగి పావనే అంది ''ఆల్ రైట్. నీకు కావాల్సింది నా శరీరమే గా. నేను రెడీ.''

చివుక్కుమని తలెత్తి చూసాడ శరత్. పావని సీరియస్‌గానే అంటోంది.

''ఎన్నోసార్లు నన్ను చాటుగా ూశానంటున్నావు. గుట్టంగా రట్టయిన తర వాత గుప్పెట మూసి వుంచడమెం ుకు? నీ కోరిక తీర్చడానికి ేను సిద్ధం.''

శరత్ ఎలర్టయ్యాడు.

''అయితే నాదీ ఒక షరతుంద ''

''చెప్పు. నువ్వు కోరితే ఏదయ ా చేస్తాను'' అన్నాడు ఆవేశంగా శరత్.

''ముందు మీ అమ్మ కోరిక ర్చు. ఎమ్‌సెట్‌లో మంచి రే కు సంపాదించు. ఇంజనీరింగ్ కాలేజీలో సీటు వ ్చ న రోజున ఇదే బెడ్‌షీద ీకు షేర్ ఇస్తాను. ప్రామిస్'' అని విసవిసా వెళ్లిపోయి ది పావని.

పరీక్షలింకా ఐదునెలలు కూ ా లేవు. పావని మీది ధ్యాసలో విలువైన చాలా సమయమే వృధా అయింది. కాం ప్లేట్ చేసేలా చదవటమంటే మాటలు కాదు.

వంతానికి మారుపేరు శరత్.

ఫ్రెండ్స్, షికార్లు బంద్. సి ిమాలు, హోటళ్ళు అన్నీ పక్కన పెట్టేసాడు. అన్నం తినేటప్పుడు, నిద్రపోయేట ప్పుడు తప్ప పుస్తకాన్ని వదల డంలేదు. ఇంటికి వెళ్లి కూడా చాలారోజులయింది. తపస్సులాగా చదువుతున్న శరత్ గడ్డం పెరిగి రుషిలాగా తయారయ్యాడు.

మంచి రేంక్ రావాలి. వీరుడ ాగా తను పావనిని గెల్చుకోవాలి. దేబిరించి పొందే ఆనందంలో సుఖమేముంట ుంది?

శరత్‌లోని పట్టుదలను చూసి ్రలించిపోయింది పావని. ఇదం తా తనమీది కోరి కతోనేనా? అనే ఊహ ఆమెను ఒ ా చోట నిలబడనీయలేదు.

భర్తతో కలిసున్నప్పుడు కూ ా శరత్ ఆలోచనలే వస్తున్నా యామెకు. పరీక్ష రాసి ఊరెళ్లిపోయాడు శరత్.

ఫలితాలకోసం అమ్మ కళ్ళల్లో ఆత్రుతను చూసి ఆలోచ లో పడ్డాడతను. తనకు మంచి రేంకు రావాలని, ఇం జనీరింగ్‌లో సీటు వస్తే కొండ కొస్తానని మొక్కు కుందామె.

తనెంత పెద్ద పొరపాటు చేయ బోయాడు. పావని మీది వ్యామోహంతో పరీక్ష పోయి వుంటే తల్లి గతి ఏమయ్యేద ి?

తలచుకుంటేనే భయమేస్తుందిప్పుడు. ఎంత కాదనుకున్నా రిజల్ట్సు వచ్చేరో జున నెర్వస్‌గా ఫీలయ్యాడు శరత్.

నలభై మూడో రేంకు వచ్చిందని తెలియగానే తల్లి మొహంలోని సంబరాన్ని చూడాలి. తండ్రి ఫోటో ముందు నిలబెట్టి నమస్కారం చేయించింది.

''ఇదిగోనయ్యా! నువ్వడిగినట్లు నీ కొడుకును ఇంజనీరును చేస్తున్నాను'' అంటున్నప్పుడు ఆవిడ కంటి నిండా నీళ్ళు!

ఊరంతా బ్రహ్మరథం పట్టారు మంచి రేంకు వచ్చినందుకు. తల్లి తనకు ఎన్ని సార్లు దిష్టి తీసిందో ఆ రోజు.

పావని తండ్రి వచ్చి పలకరించాడు. శరత్‌చేత ఆయన కాళ్లకు నమస్కారం చేయించింది తల్లి.

''ఇదంతా మీ కూతురి చలవేనండీ. ఆ చల్లని తల్లి ఇంట్లో ఉండబట్టే మావాడికీ చదువు అబ్బింది'' అంటూ పావనిని తలచుకుని సంబరపడింది.

''కష్టపడి చదువుకున్నది మీవాడు. శ్రమపడి చదివించింది మీరు. మధ్యలో మా అమ్మాయి ఏం చేసింది? దాని మొహం'' అన్నాడాయన మురిపెంగా.

సర్టిఫికెట్స్ కోసమని సిటీకి పోతున్నప్పుడు మంచి చీర ఒకటి కొనివ్వమని డబ్బిచ్చింది శరత్ తల్లి.

అన్నయ్య ఊళ్లోలేడు. శరత్‌ని చూడగానే సంతోషంగా పలకరించింది పావని. కానీ ఆమె కళ్లల్లోని నీలినీడల్ని శరత్ గమనించకపోలేదు. అమ్మ చెప్పిందని బజారుకి బయల్దేరదీసాడు. పావనికి చీర కొన్నాడు. భోజనం బైటే చేద్దామన్నాడు. మాట్లాడలేదు పావని. దార్లో మల్లెపూలు కొన్నాడు. చూస్తూ వూరుకుంది.

ఉయ్యాలలో నిద్రపోతున్న పాపకు దుప్పటి కప్పి వచ్చి శరత్‌కెదురుగా కూర్చుంది పావని. కొత్త చీరలో చాలా అందంగా వుందామె.

''మొత్తానికి పంతం నెరవేర్చుకున్నావులే. నీ ముందు నేనోడిపోయాను. మల్లె పూలు తెచ్చావుగా. ఇక నీ ఇష్టం''అంటూ పావని బెడ్‌లైట్ వేసి బెడ్‌మీద వాలిపోయింది. కంట నీరు అతడికి కనిపించకుండా తల పక్కకి వాల్చింది.

మసక చీకటిలో ఇదే సమయంలో ఇదే బెడ్‌మీద ఆమెని ఎన్నిసార్లు ఎన్ని భంగిమల్లో చాటుగా చూశాడో తను. ఈ సమయం కోసం, ఈ అవకాశం కోసం వెర్రివాడిలా మారిపోయి తిరిగిన రోజులు గుర్తుకొచ్చాయి. నిశ్శబ్దంగా వచ్చి పావని పక్కన నిలబడ్డాడు. నిదానంగా మల్లెచెండు అందుకుని దారాన్ని తెంపి పూలను ధారగా ఆమె పాదాలమీది పోసి కళ్లకద్దుకున్నాడు.

పావని గబుక్కున లేచి కూర్చుంది.

''ఇదేం పని?'' అంటూ గాబరాగా అతన్ని పొదవి పట్టుకుని పైకి లేపబోయింది.

''జన్మనిచ్చేదే తల్లికాదు. జ్ఞానాన్నిచ్చేది కూడా తల్లే. ఇంగితం నేర్పిన తల్లివి. పూలతో నేను చేయాల్సిన పని ఇదే...'' అంటున్న శరత్ కంటి నిండా నీళ్ళు!

★



